TIMES OF VARTHA (09-08-24)MA_times of varha main (13-2).qxd 8/9/2024 4:58 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గుడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శుక్రవారం, 09 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 15 | పేజీలు 08 | వెల : 6/-


- గుంపుగుంపులుగా రోడ్లపై వీధి కుక్కలు..
- తాజాగా పోచారంలో ఆరుగురికి గాయాలు..
- భయాందోళనకు గురవుతున్న ప్రజలు..

# భౌ.. భౌ..

# కుక్కల స్వైర విహారం..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామాలు పట్టణాలు నగరాల్లో కుక్కలు ప్రజలను తీవ్రభయభ్రాంతులకు గురి చేస్తు న్నాయి. నగరం, పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్రవాహనదారులను వెంబడించి పరుగు పెట్టిస్తున్నాయి. వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలె త్తుతున్నారు. తాజాగా ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో విధి కుక్కుల దాడిలో ఆరుగురుకి గాయాలయ్యాయి. అలాగే బోధన్ లో 24వ వార్డులో నాలుగు సంవత్సరాల బాబును దాడి చేశాయి. కామారెడ్డి జిల్లా లో వీధి కుక్కల దాడిలో ఆరుగురు గాయాల పాలైన ఘటన చోటు చేసుకుంది. వీధి కుక్కల నివారణలో అధికారుల విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి.

### ప్రతిచోట కుక్కల బెడద..

నిజామాబాద్ జిల్లాలోని బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ తదితర నియోజ కవర్గాల్లోని పలు మండలాల్లోని వీధి కుక్కలతో ప్రజలు బెంబెలెత్తుతు న్నారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ డివిజన్లోని బీర్కూర్, నస్రుల్లాబాద్, బాన్సువాడ తదితర మండలాల వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. అలాగే కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో వీధి కుక్కుల దాడిలో పలువురు గతంలో గాయాల పాలైన ఘటనలు సైతం ఉ న్నాయి. అధికారులు వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

### బర్త్ కంట్రోల్ చర్యలు నామమాత్రం...

కుక్కల సంఖ్య పెరుగకుండా ఉండేందుకు బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు నామ మాత్రంగా జరుగుతున్నాయి. కుక్కల వ్యాక్సినేషన్ పరిస్థితీ అంతే. క్షేత్రస్థా యిలో కుక్కలను ఒకేసారి పెద్ద సంఖ్యలో తీసుకువచ్చి వాటికి వాక్సినేషన్ చేసి బర్త్ కంట్రోర్ చికిత్స చేసేందుకు అవసరమైన స్థలం, సిబ్బంది లేరు. ఈప్రక్రియను వేగవంతంగా చేపట్టేందుకు అవసరమైన నిధులు, ఇతరత్రా సౌకర్యాలూ లేవు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గత ఏడాది వందల మందికిపైగా వీధి కుక్కల దాడిలో గాయపడ్డారని అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో కుక్కలు, పందుల బెడద విపరీతంగా ఉ ందంటూ ప్రజల నుంచి అధికారులకు ఫిర్యాదులు వెళ్తున్నాయి.

### భయాందోళనలో ప్రజలు..

వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట చిన్నారులపై వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధి కుక్కల బెడదను నివారించేం దుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. భయటకు వెళ్లాలంటే భయం గుప్పెట్లో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలువురు పలు చోట్ల వీధి కుక్కల దాడుల్లో పలువురు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటనలు వెలుగు చూస్తున్నా అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### రాత్రి సమయాల్లో వెంటాడుతున్న శునకాలు....

వీధికుక్కలు పగలు రాత్రి అనే తేడాలేకుండా దాడులకు పాల్పడుతు న్నాయి. ముఖ్యంగా రాత్రి సమయాల్లో విధులు ముగించుకొని వీధుల్లో నుండి వెళ్ళేవారిపై వీధికుక్కలు వెంటపడి తరుముతున్నాయి. కొందరిపై దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. అంతేకాకుండా స్కూలుకు వెళ్లే విద్యార్థులైతే వీధికుక్కలను చూసి జంకుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వెంటపెట్టుకొని స్కూలుకు తీసుకెళ్లేందుకు చేతుల్లో కర్రలను పట్టుకొని వెళ్ళాల్సి వస్తోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# త్వరలోనే కొత్త రేషన్, ఆరోగ్య శ్రీ కార్డులు



- 15తో రుణమాఫీ పూర్తి చేస్తాం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సీతారామ పనుల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రానికి రూ.7.19లక్షల కోట్ల అప్పులున్నాయని, తమ ప్రభుత్వం అసలు, వడ్డీ కింద ప్రతి నెలా సుమారు రూ.6వేల కోట్లు బ్యాంకులకు చెల్లిస్తోందని రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనిసవారెడ్డి చెప్పారు. రూ.31వేల కోట్ల రుణ మాఫీ చేసే స్థితిలో రాష్ట్రం లేకపోయినా రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఆగస్టు 15తో రైతు రుణమాఫీని పూర్తి చేస్తామని ప్రకటించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం యాతాలకుంట వద్ద జరుగుతున్న సీతారామ ఎత్తిపోతల పథకం పనులను మంత్రి పొంగులేటి గురువారం పరిశీలించారు. ప్రాజెక్టులోని సొరంగంలోకి వెళ్లి పనులను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. సీతారామా ప్రాజెక్టు రీడిజైన్ పేరిట గత ప్రభుత్వం పెద్ద ఎత్తును ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. తాము నిధులను పొదుపు చేస్తూ ప్రాజెక్టు పనులను వీలైనతం త్వరగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. వందల కోట్లు ఖర్చు చేసినా గత ప్రభుత్వం ఎకరాకు కూడా నీళ్లివ్వలేదని, అన్నీ అనుకూలిస్తే 15వ తేదీనే సీఎం చేతులమీదుగా తాము ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పారు. అర్హులందరికీ త్వరలో రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు ఇస్తామన్నారు. అలాగే, 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నెలాఖరులో ప్రారంభిస్తామని చెప్పారు.

# వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం



- ప్రతిపక్షాల ఆందోళనతో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి..
- లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు
- ముక్తకంఠంతో వ్యతిరేకించిన ప్రతిపక్ష ఇండియా ఫోరం

**న్యూఢిల్లీ :** ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధ, ముస్లీం వ్యతిరేక, విభజన రాజకీయాల్లో భాగమని ప్రతిపక్షాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశాయి. దీంతో ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపింది. ఈ బిల్లును పార్లమెంటరీ కమిటీ పరిశీలిస్తుంది. గురు వారం లోక్‌సభలో ప్రతిపక్షాల ఆందోళన మధ్య కేంద్ర మైనార్టీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు, ముస్లీంమ్యాన్ వక్ఫ్ (రీఫిల్) బిల్లులను ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రతిపక్షాల ఇండియా ఫోరం ముక్తం కంఠంతో వ్యతిరేకించాయి. ఏపీకి చెందిన వైసీపీ బిల్లును వ్యతిరేకించగా, టీడీపీ బిల్లుకు మద్దతునిచ్చింది. ”ఈ బిల్లు రాజ్యాంగాన్ని ఉ ల్లం ఘిస్తోంది. సమాఖ్య వాదానికి వ్యతిరేకం. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపాలి. భూమి రాష్ట్ర జాబితాకు సంబంధించినది. కానీ కేంద్రం బిల్లు ప్రవేశపెడుతోంది. అలాగే బిల్లు ప్రకారం ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ బోర్డులో ముస్లీం యేతరులు కూడా సభ్యులుగా ఉంటారని పేర్కొన్నాయి. ఇది దారుణం” అని ప్రతిపక్షాలు పేర్కొన్నా యి. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజం మెచ్చుకునేదిగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసమే ఈ బిల్లు తీసుకొ చ్చామని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సరిగ్గా రూపొందించలేదన్నారు. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఏ అధికరణకు వ్యతిరేకంగా లేదన్నారు. రాజకీయ కారణాలతో బిల్లు తీసుకొచ్చారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన తెలిపారు.

మిగతా 7లో..

# కుప్పకూలిన సుంకిశాల గోడ

### ధ్వంసమైన రెండో టన్నెల్ గేటు..
### వంద మందికి త్రుటిలో తప్పిన పెను ముప్పు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అది నాగార్జున సాగర్ జలాశయానికి ఆనుకుని నిర్మిస్తున్న సుంకిశాల ప్రాజెక్టు! నిత్యం ఒక్కో షిఫ్టులో అక్కడ వంద మంది పని చేస్తూ ఉంటారు! ఈనెల 2న రాత్రి షిఫ్టు చేసిన కార్మికులు ఉదయం ఆరింటికి బయటకు వెళ్లారు! పగలు డ్యూటీ కార్మికులు ఇంకా లోపలికి రాలేదు! ఆ సమయంలో భారీ శబ్దం! టన్నెల్ గేటు, ఇన్‌టేక్ వెల్ రక్షణ గోడ ఒక్కసారిగా కుప్పకూలాయి. కళ్లు మూసి తెరిచేలోగానే ఇన్‌టేక్ వెల్ (భారీ సంపు) నీట మునిగింది! ఆ సమయంలో అక్కడ కార్మికులు ఎవరూ లేకపోవడంతో పెను ముప్పు తప్పింది. ఇదే ప్రమాదం అరగంట ముందు జరిగి ఉంటే సుమారు 100 మంది కూలీలు జలసమాధి అయ్యేవారు. హైదరాబాద్‌లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా 50 ఏళ్ల వరకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉ ండేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం సుంకిశాల వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. దీని నిర్మాణ పనులకు నాటి మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్, సబిత, మహమూద్ అలీ, జగదీశ్ రెడ్డి 2022, మే 14న శంకుస్థాపన చేశారు. తొలుత, రూ.1,450 కోట్లతో మేఘా ఇంజనీరింగ్ వర్క్స్ ఒప్పందం చేసుకుంది. తర్వాత అంచనా వ్యయం రూ.2,215 కోట్లకు పెంచారు. ప్రాజెక్టులో భాగంగా ఇన్‌టేక్ వెల్(భారీ సంపు), మూడేసి పంప్ హౌజ్‌లు, టన్నెళ్లు, పంప్‌హౌజ్ సూపర్ స్ట్రక్చర్ నిర్మిస్తారు. నాటినుంచి నిర్మాణ పనులు సాగుతున్నాయి.

### మూడు స్థాయిల్లో పంప్‌హౌజ్‌లు

నాగార్జున సాగర్ జలాశయం కనిష్ఠ నీటి మట్టం (డెడ్ స్టోరేజీ) 510 అడుగులు. ప్రస్తుతం అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. సాగర్‌లో నీటిమట్టం 510 అడుగుల



కంటే తగ్గితే.. అక్కంపల్లికి నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. నీటి మట్టం 450 అడుగుల వరకూ ఉన్నా నీటిని తరలించేందుకు వీలుగా సుంకిశాల ప్రాజెక్టు చేపట్టారు. అంటే, మండు వేసవిలోనూ హైదరాబాద్ తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేలా దీనిని నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా జలాశయం నుంచి సొరంగ మార్గం (మూడు టన్నెళ్లు) ద్వారా నీటిని ఇన్‌టేక్ వెల్‌కు తరలిస్తారు. ఇక్కడి నుంచి 30 కి.మీ. దూరంలో ఉన్న పెద్దఅడిశర్లపల్లి మండలం కోదండాపూర్ వాటర్ ప్లాంట్‌లో నీటిని నిల్వ చేస్తారు. అక్కడ ఫిల్టర్ చేసిన తర్వాత జంట నగరాలకు తరలిస్తారు. జలాశయం నుంచి ఇన్‌టేక్ వెల్‌కు నీటిని తరలించడానికి మూడు పంప్‌హౌజ్‌లు నిర్మిస్తున్నారు. వీటిలో మొదటిది, మూడోది పూర్తయ్యాయి. రెండో టన్నెల్, పంప్ హౌజ్ పనులు కొనసాగుతున్నాయి. జూలై 29, 30, 31 తేదీల్లో టన్నెల్‌కు గేటు అమర్చారు. ఇందుకు రిజర్వాయర్ వైపున్న మట్టిని తొలగించారు. అదే సమయంలో సాగర్‌కు ఎగువ నుంచి భారీ వరద ప్రారంభమైన విషయం తెలిసిందే. దాంతో, టన్నెల్ గేటు ధ్వంసమైంది. దానికి అనుసంధానంగా ఉన్న ఇన్‌టేక్ వెల్ సైడ్ వాల్(రక్షణ గోడ) కూలిపోయింది. ఐదు నిమిషాల స్వల్ప వ్యవధిలోనే 590 అడుగుల ఇన్‌టేక్ వెల్ పూర్తిగా నిండిపోయింది. ఇంత పెద్ద ప్రమాదం జరిగి వారం రోజులు గడిచినా.. హైదరాబాద్ జలమండలి బయటకు వెల్లడించలేదు. నిర్మాణ సంస్థ కూడా గోప్యంగానే ఉ ంచింది. గోడ కూలుతున్న

మిగతా 7లో..

# బంగ్లాదేశ్‌లో నిరవధికంగా మూతపడిన భారత వీసా సెంటర్లు

- ఇంకా కొనసాగుతున్న అనిశ్చితి



న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రభుత్వం నేడు ఏర్పాటు కానున్నది. కాగా ఈ నేపథ్యంలో భారత వీసా అప్లికేషన్ సెంటర్లను నిరవధికంగా మూసేస్తున్నట్లు ప్రకటించారు. అక్కడ కొన్ని వారాలుగా జరుగుతున్న విద్యార్థుల నిరసనకు ఆ దేశ ప్రధాని షేఖ్ హసీనా దేశం వదిలి పారిపోవలసి వచ్చింది. ఆమె ప్రస్తుతం ఇండియాలో ఆశ్రయం పొందారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ఆర్థికవేత్త ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాదేశ్ గురువారం కొత్త తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. కొత్త ప్రభుత్వంతో అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈరోజు రాత్రి 8 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఢాకా ట్రిబ్యూన్ ప్రకారం, డాక్టర్ యూనస్ మధ్యాహ్నం 2:10 గంటలకు బంగ్లాదేశ్‌కు చేరుకుంటారని, 400 మందికి ఏర్పాట్లు చేశామని జమాన్ చెప్పారు. డాక్టర్ యూనస్ ప్రస్తుతం పారిస్‌లో ఉన్నారు, అక్కడ ఆయన వైద్య చికిత్స పొందుతున్నారు. మధ్యంతర ప్రభుత్వం యొక్క పరిమాణం గురించి, జమాన్ ఇలా తెలిపారు “ ప్రారంభంలో ప్రభుత్వం దాదాపు 15 మంది సభ్యులను కలిగి ఉండవచ్చని నేను అనుకుంటున్నాను. అయితే, ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు దానికి జోడించబడవచ్చు”.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
09-08-2024


## అంతర్జాతీయ సెమినార్‌కు సెషన్ చైర్‌పర్సన్‌గా డా. జహీదా బేగం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి: మహేశ్వరం మండల ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగానికి చెందిన డాక్టర్ జహీదా బేగం కు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ లో ఈనెల 8,9 వ తేదీల్లో రెండు రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అంతర్జాతీయ సదస్సుకు సెషన్ చైర్ పర్సన్‌గా ( సభకు అధ్యక్షత వహించే బాధ్యత) తో పాటు ట్రైబల్ లైవ్ లీ వుడ్ ఫార్సన్స్ ఇష్యూస్ స్ట్రాటజీస్ ఫర్ ఇన్ పవర్ మెంట్ అనే అంశంపై డాక్టర్ జహీధా బేగం పరిశోధన పత్రాన్ని సమర్పిస్తారు. ఇంటర్నేషనల్ సెమినార్ నిర్వహణ కర్త డాక్టర్ గుంటి రవీందర్ ఆహ్వానం మేరకు సెషన్ కు చైర్ పర్సన్ గా డాక్టర్ జహీదాబేగంకు బాధ్యతలు అప్పగించడం పట్ల మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంఘీ రమేష్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ జహీదా బేగం కు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జహీదాబేగం మాట్లాడుతూ తనకు అరుదైన ఈ అవకాశం కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వారికి, డాక్టర్ గుంటి రవీందర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

### మత్స్యగిరిగుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ శిల్పారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి సహకారంతో 21 ఫీట్ల భారీ శ్రీ ఆంజనేయస్వామి విగ్రహానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్, భిమనబోయిన బిక్షపతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ జడిగే బిక్షపతి, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ ఉప సర్పంచ్ నరసింహ, మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి, మాజీ పాల సంఘం చైర్మన్ సత్తయ్య, ముత్యాలు, ఎల్లయ్య, మల్లయ్య, నరసింహ, మహేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టపాక బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



పుట్టపాక గ్రామంనికి చెందిన గీత కార్మికుడు కర్నాటి సత్తయ్య గౌడ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మండల ఉపాధ్యక్షులు ఆడెపు పరదేశి, గ్రామ శాఖ అధ్యక్షులు సుక్క గాలయ్య, కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్ గార్లు పూలమాల వేసి కుటుంబాని పరామర్శించిన తదుపరి రూ.5000లు ఆర్థిక సాయం అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నారాయణపురం మండల యూత్ అధ్యక్షులు ఆడెపు సురేష్ కుమార్ పద్మశాలి యువజన విభాగం మండల అధ్యక్షులు గజం శ్రవణ్,మండల యూత్ నాయకులు బొల్లపెల్లి వెంకటేష్, నరసింహ, నక్క రమేష్, అయితరాజు రాములు,రేలగడ్డ భాస్కర్, గంగాదేవి స్వామి , బయ్య రమేష్,గంగాదేవి శ్రీను కొత్త నరసింహ, ఎర్పుల మధు, తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో సీజన్ వ్యాధులపై అవగాహన

### డాక్టర్ స్వర్ణలత మేడం

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ వెంకటేశ్వర జిల్లా పరిషత్ హై స్కూల్లో. వలిగొండ పిహెచ్సి. డాక్టర్ స్వర్ణలత మేడం పాల్గొని సీజన్ వ్యాధులపై అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ పరిసర ప్రాంతాల చుట్టుప్రక్కల పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరు ఇవి పాటించాలని అప్రమత్తంగా ఉండకుంటే మలేరియా డెంగ్యూ జ్వరాలతో ప్రమాదాలకు గురి అయ్యే అవకాశము ఉన్నదని ఆమె అవగాహన కల్పిస్తూ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు విద్యార్థిని విద్యార్థులు మహిళా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

**అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతిబింబించేలా ప్రగతి నివేదిక రూపొందించాలి**

**వివిధ శాఖల పనితీరు చాటేలా శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయాలి**

**జాతీయ భావన పెంపొందే విధంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఉండాలి**

**ప్రత్యేక అధికారి అందుబాటులో లేని పక్షంలో ఎంపీడీవోలు, జిపి సెక్రటరీలు జెండా ఆవిష్కరించవచ్చు**

**అధికారుల సన్నాహక సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని, వర్షాలు కురుస్తున్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, 108 అంబులెన్స్ ను వేడుక స్థలి వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, ఫారెస్ట్, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, పౌరసరఫరాల, పంచాయతీరాజ్ తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక సంస్థలకు పాలక వర్గాలు లేనందున ప్రత్యేక అధికారులు ఉదయం వేళలోనే తమతమ మండలాలు, గ్రామాలలో జెండావిష్కరణ జరిపి, జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకలకు సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక అధికారులు అందుబాటులో లేని పక్షంలో మండల కేంద్రాలలో ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జెండావిష్కరణ చేయవచ్చని సూచించారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా నిర్ణీత గడువులోపు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్ర మాన్ని సమర్థవంతంగా అమలు చేసిన గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులను సైతం ఉత్తమ జీ.పీలు, వార్డులుగా ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నిజామాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జెడ్పి సీఈఓ ఉష, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఇంద్రనగర్ బస్తి శ్రీశ్రీ నగర్ బస్తీలలో ప్రజలకు అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి, ప్రాణాలను కాపాడుకోవాలి అని అదేవిధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం, సీజనాల్ వ్యాధుల బారిన పడకుండా మన చుట్టూ ఉన్న వాళ్ళను కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మహబూబా, సంగీత, ఆశ వర్కర్స్, సబియా, మంజుల, సోమలత తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవి పోటీలో కలికోట శంకర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్‌పల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవి పోటీలో ముందంజలో ఉన్న కలికోట శంకర్ యువజన కాంగ్రెస్ ఎన్నికల సందడి ఎక్కువ సభ్యత్వాలు చేర్పించిన వారికి అధ్యక్ష పదవి ఆన్లైన్ సభ్యత్వం నమోదులో నేతలు బిజీబిజీ యువజన సమావేశం ఎన్నికల సందడి నెలకొంది గతంలో మాదిరిగా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించారు. ప్లే స్టోర్ లో డౌన్లోడ్ (విత్ ఐసి ఐ అప్ ) సభ్యత్వాలు ఎక్కువ ఎవరు చేయిస్తే వారికే అధ్యక్ష పదవి దక్కుతుంది దీంతో 18 వయసు నుంచి 35 ఏళ్ల లోపు వయసు ఉన్నవారికి ఆన్లైన్లో సభ్యత్వాలు చేర్పించే పనిలో పడ్డారు. ఆశావాహులు ఈనెల 10 నుంచి ప్రారంభమైన సభ్యత నమోదు కార్యక్రమం వచ్చేనెల 10తో ముగియనుంది ఈ యొక్క ఫలితాలు సభ్యత్వ నమోదు ఆధారంగా పదవులు ఎంపిక అవుతారని ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షిస్తున్న నేత ఒకరు చెప్పారు..

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లో గల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. సాధారణ ఎన్నికలు ముగిసి, నిర్ణీత గడువు పూర్తయిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ ను తెరిపించి, ఒక్కో సెగ్మెంట్ వారీగా బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ.సీ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, అంబదాస్ రాజేశ్వర్, రాజాగౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి పీ. నర్సింగ్ రావు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



## సర్వేల్‌లో రైతుల ఉత్పత్తిదారుల సమైక్య భవనానికి భూమి పూజ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



నారాయణపురం మండలం సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో రైతుల ఉత్పత్తిదారుల సమైక్య భవనానికి నారాయణపురం మండల పరిషత్ అధికారి శ్రీ జనార్ధన్ రెడ్డి, మదర్ థెరిస్సా రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు శ్రీ జులియన్ పోలిశెట్టి ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది. 2019 సంవత్సరంలో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సహకారంతో నారాయణపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ను ధన్ ఫౌండేషన్ ప్రోత్సహించింది. రిజిస్ట్రేషన్ జరిగిన నాటి నుంచి ఈ ఫెడరేషన్ రైతాంగం ఎదుగుదలకు కృషి చేస్తోంది అని అన్నారు. ఈ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా రైతులకు నాణ్యమైన పంట ఇన్ పుట్స్, క్రాప్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, వాల్యూ అడిక్షన్ అండ్ మార్కెటింగ్, ఆగ్రో అడ్వైజరీ సేవలు అందుతాయి అని చెప్పారు. ఇప్పుడు ఫార్మర్స్ ఫెడరేషన్ సుస్థిరతను పెంపొందించడానికి మదర్ థెరిస్సా రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఈ సంస్థకు మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చింది. సుమారు రూ.26,00000 వ్యయంతో ఫెడరేషన్ భవనాన్ని మంజూరు చేస్తురు. ఈ సహకారం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ చైర్మన్ పల్లె పుష్ప రెడ్డి, సెక్రెటరీ జక్కిడి మెగా రెడ్డి, బోర్డు సభ్యులు, సీఈవో దేవరకొండ బాబు, ధన్ ఫౌండేషన్ రీజినల్ కోఆర్డినేటర్ మల్లికార్జున్, సర్వేల్ శ్రీ రామలింగేశ్వర దేవస్థానం చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ వెల్లంకి చెందిన గౌడ్, మాజీ తాజా సర్పంచ్ కట్టెల బిక్షపతి, మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నలపరాజు స్వామి, వెనుముల జగన్‌రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, గాదరి శంకరయ్య, బొల్లమల్ల సత్యనారాయణ, చెరుకు నరేష్, కట్టెల బాలకృష్ణ, వర్ధన్ నాగార్జున, వెల్లం కి నరేష్, భాస్కర్ ఈశ్వర్, రైతు నాయకులు, అధ్యక్షులు, ధన్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో రక్షాబంధన్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలో ప్రజాపిత బ్రాహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ నిర్వహిం చారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై 2 రామచంద్రనాయక్, సిబ్బందికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి సమాజంలో అన్నదమ్ముల, అక్కా చెల్లెళ్ళు బంధం ఎంతో గొప్పదని వారు తెలియజేశారు. ఈ బంధం జీవితాంతం కొనసాగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. లలిత, కవిత మహిళలు ఉన్నారు



# వరద నీటిలో దాటే ప్రయత్నం చేయొద్దు





## ఎస్సై గంజి స్వప్న
## ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద పోలీస్ బందోబస్తు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

మండలంలో ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు వద్ద ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నం చేయొద్దని చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న సూచించారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చంద్రుగొండ, సీతాయిగూడెం, వెళ్లే రహదారిలో ఎదుళ్ళ వాగు ఉదృతంగా ప్రవహిస్తూ బ్రిడ్జి పైనుంచి వరద నీళ్లు ప్రవహిస్తుండడంతో అటువైపు ఎవరు వెళ్లకుండా వాగుకు ఇరువైపులా భారీ కేట్లు ఏర్పాటు చేసి అక్కడ పోలీసు వారిని బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే గానుగుపాడు అన్నారం తండా, పోకలగూడెం బాల్యతండా గ్రామాల మధ్య ఉన్న చప్టాలపై నుంచి వరద నీరు వెళుతుండటంతో అక్కడ కూడా బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలందరూ పొంగి ప్రవహిస్తున్న వాగులను దాటే ప్రయత్నం చేయొద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ చిత్రపటానికి పాలాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటానికి బంజారాలు,గురువారం పాలాభిషేకం చేశారు. బంజారాల ఆరాధ్యదైవం శేవాలాల్ విగ్రహాన్ని పార్లమెంట్ ఆవరణలో ఏర్పాటు చేయాలని, పార్లమెంట్ సమావేశం లో చర్చించినందుకు పాలాభిషేకం చేశామని, మాక్లూర్ మండల బీజేపీ అధ్యక్షులు,రామావత్ సురేష్ తెలిపారు. గతంలో కూడా పార్లమెంట్ సెగ్మెంట్లలోని అన్నితాండాలకు రామ్ రావ్ మహారాజ్ విగ్రహాలను అందజేశారాని తెలిపారు. అలాగే మండల బీజేపీ కోశాధికారి శక్తి కేంద్రం ఇంచార్జ్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఆవరణలో సేవాలాల్ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎంపీ ధర్మపురి అనడం, బంజారాజాతి గర్వించదగ్గవిషయని, అందువలన బంజారాలందరం కృతజ్ఞత భావంతో పాకాభిషేకం చేశామని తెలియజేశారు. కార్యక్రమములో వీరితోపాటు ఎలియానాయక్ తాండా కు చెందిన నారాయణమహారాజ్, మానిక్ బండార్ తాండా నాగేష్ మహారాజ్, మండల యువమోర్చ అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్,మండల అధికారప్రతినిధి అశోక్ నాయక్, మండల ఎస్ టి మోర్చా లాకావత్ రామావత్ దినేష్,సరోజ ,వినోద్, మహేష్, సురేష్, కళ్యాణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పూజిత ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గంట శరత్ కుమార్

### ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను, కాలనీ అభివృద్ధికి అసోసియేషన్ తరపున కృషి చేస్తా



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

నిజాంపేట్ పూజిత ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో గంట శరత్ చౌదరి, ప్యానల్ 9 మంది అభ్యర్థులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గంట శరత్ కుమార్ మాట్లాడుతూ కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అదేవిధంగా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కాలనీ అభివృద్ధికి అసోసియేషన్ తరపున కృషి చేస్తానని అన్నారు. అనంతరం సభ్యులు అధ్యక్షుడిగా ఎన్నికైన గంట శ్రీనివాస్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వచ్ఛదనం - పచ్చదనంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

### వర్షాకాలం లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి
### నీరు నిల్వ ఉండరాదు
### జ్వరాలు ఉంటే గ్రామ అధికారులకు తెలియజేయండి
### పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటాము
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం.. స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా నాలుగవ . రోజు చిన్న శంకరంపేట మండలం లోని గవ్వలపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని చేపట్టరు ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం– పచ్చదనం అనే కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. పారిశుధ్య నిర్వహణ పచ్చధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు పాటించాలని, ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్‌హావస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన గ్రామాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలాన్నారు.విద్యుత్ లైన్లు, త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు దూరంగా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు.స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించాలన్నారు.అంటు వ్యాధులు ప్రబలకుండా మన చుట్టూ ఉండే పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని సూచించారు.నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పారిశుధ్య నిర్వహణ పై ప్రజలకుఅవగాహన కల్పించాలని సూచించారు.హోస్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా ఆరోగ్య మెదక్ జిల్లా సాధ్యమవుతుందని ఆ దిశగా మనమంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎనుముల తిరుపతిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### తెలియజేసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షులు గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్పల్లి నియోజకవర్గం కూకట్పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగరాజు..

## పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మోతె

కోదాడ మోతె పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం మండల కేంద్రం లోని యం పిడిఓ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు గ్రామపంచాయతీకార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఒకరోజు సఫాయి బందు కార్యక్రమం నిర్వహించారు మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్త్యమంలో గ్రామపంచాయతీ వర్కర్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈరోజు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఒకరోజు సఫాయి బందు కి పిలుపునివ్వడం జరిగిందిని తెలిపారు గడిసిన పది సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ. కార్మికుల ప్రధాన సమస్యలైన. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు .ఎవరి కేటగిరి వారికి వర్తించే విధంగా చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రమాదవశాత్తు ఎవరైనా కార్మికులు చనిపోతే వాళ్లకి 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు, ఆదివారం పండగ సెలవులు ఇవ్వాలని. కార్మికులు చనిపోతే వాళ్ల దహన సంస్కారాల ఖర్చులకి 30 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ మహిళ ఉపాధ్యక్షురాలు కంపాటి నాగమణి ప్రధాన కార్యదర్శి నవీల నాగరాజు సలహాదారులు జలగం తిరపయ్య అకులు పరశురాములు వీరయ్యజిపి కార్మికులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 డివిజన్ ఆల్విన్ కాలనీ పరిధిలోని శంశిగుడాలో తొమ్మిది లక్షల తొంబై వేల రూపాయల నిధులతో నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు డీసీ ఎచ్.కృష్ణయ్య గారితో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సీసీ రోడ్ల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, వెంకట్ నాయక్, సంతోష్ బిరాదర్, ఉమేష్, ఎఇ శ్రావణి, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల పాలిట పెన్నిధి - ముఖ్య మంత్రి సహాయ నిధి

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్...


టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ముఖ్యమంత్రి సహాయ, నిధి సీఎంఆర్ఎఫ్ కింద రూ. 60 వేల చెక్కును కేశవరావుకు బాల నగర్ లోని పార్టీ కార్యాలయంలో గురువారం అందజేసిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి లక్ష్మయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ఏటీఎం చోరీకి విఫలయత్నం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ఎడపల్లి మండలం కేంద్రంలోని నయాబాద్ ప్రాంతంలో పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో మంగల్పాడ్ చౌరస్తా వద్ద గల ఇండియా వన్ ఏటీఎంను గుర్తు తెలియని దుండగులు చోరీకి యత్నించారు.ఈఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో బుధవారం రాత్రి రెండు గంటల ప్రాంతంలో బైక్ పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఇండియా వన్ ఏటీఎం లోపలికి చొరబడి చోరీకి విఫలయత్నం చేశారు.దీనిపై ఏటీఎం నిర్వహికుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఏటీఎం సెంటర్లలో సెక్యూరిటీ గార్డులను నియమించుకొని, సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఎస్సై సూచించారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలిని కలిసిన రాజాసింగ్, కార్పొరేటర్లు కళ్లెం,కొప్పుల

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ గురువారం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, బిజెపి జిహెచ్ఎంసి కార్పొరేటర్లతో కలసి జిహెచ్ఎంసి ఆమ్రపాలిని కలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్, మనసురాబాద్ డివిజన్ లు నగర శివారు ప్రాంతంలో ఉండడం వలన కాలక్రమేన రోజు అనేకమైన నూతన కాలనీలో ఏర్పడుతున్నాయని దాని ఫలితంగా డివిజన్లో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలంలో చాలా కాలనీలో భూగర్భ డ్రైనేజ్ సదుపాయం లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని, డివిజన్లో సరిపడా విద్యుత్ స్తంభాలు వీధి దీపాలు లేకపోవడంతో మహిళలు చిన్నపిల్లలు రాత్రివేళలా ఇళ్లలో నుంచి బయటకు రావడానికి జంకుతున్నారన్నారు. అభివృద్ధి విషయంలో హయత్ నగర్, మనసురాబాద్ డివిజన్ లకు కు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కమిషనర్ కు వివరించడం జరిగింది.




# జనరల్ న్యూస్
# GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
09-08-2024

4


## రక్తదాన శిబిరం





టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్

బిఆర్ఎస్ యువ నాయకులు గంగల రవీందర్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా గురువారం బిక్నూర్ మండల కేంద్రంలోని స్థానిక అంగడి బజారులో ( శ్రీ చైతన్య హై స్కూల్) రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. యువకులు ముందుకొచ్చి సుమారు 26 మంది రక్త దానం చేశారు. రక్తదానం చేసిన వారికి ఓఆర్ఎస్ ఫ్రూట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చల్ల లక్ష్మణ్, సాయి నిఖిల్, నంద సాయికుమార్, గజ్జె వేణు, రమేష్ రాజు శ్రీకాంత్, రాజేష్ ,భరత్ రాజ్, సర్వర్, హైమద్, స్వామి అఖిల్, సతీష్, భాను తదితరులు పాల్గొన్నారు.

## రూ.39వేల విలువగల సౌండ్ సిస్టం అందజేసిన దాత వేల్పుల విజయ్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని మోర్తాడ్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోసం దాత వేల్పుల విజయ్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 39వేల 400 రూపాయల విలువగల సౌండ్ సిస్టంను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా తన వంతు బాధ్యతగా ఆ పాఠశాలకు అవసరమైన ఈ సౌండ్ సిస్టంను అందజేసేందుకు ఆయన స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. హైదరాబాద్ వాస్తవ్యుడైన వ్యాపారవేత్త వేల్పుల విజయ్ అందించిన సహకారానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. ఇంత ఖరీదైన సౌండ్ సిస్టం ను అందజేసేందుకు సహకరించిన ఇదే పాఠశాలలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ మనోజ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యను మరింత పటిష్టం చేసేందుకు ఈ విధంగా దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం అశోక్, వినోద్, దీపిక, ఎమ్. రవీందర్, జీ. రవి, పీ. మాలతి, కే. అనిత, వీ. పద్మ, మౌనేశ్వరి, రాము, ఫిజికల్ డైరెక్టర్ బి. శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్..



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్

అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి సోమిరెడ్డి ఆదేశానుసారం గురువారం ఉదయం నవీపేట్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ దాడులు నిర్వహించగా అక్కడ సయ్యద్ రఫీక్ అనే వ్యక్తి వద్ద నుంచి 500 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఎండు గంజాయిని విక్రయిస్తున్న సయ్యద్ రఫీక్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ వెంకటేష్, ఎస్సై నరసింహ చారి, సిబ్బంది భూమన్న, భోజన్న, అవినాష్, ఉత్తమ్, విష్ణు, రామ్ బచ్చన్, లక్ష్మణ్ ఆధ్వర్యంలో దాడి నిర్వహించి సయ్యద్ రఫీక్ నుంచి 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు.

## మైనర్ బాలికలపై జరుగుతున్న హత్యాచారాలను అరికట్టాలి

### ఐద్వా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

మైనర్ బాలికలపై రోజురోజుకు పెరిగిపోతున్న అత్యాచారాలను అరి కట్టాలని ఐద్వా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, జిల్లా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఈ మధ్యకాలంలో మైనర్ బాలికలపై అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని ఈ మధ్యకాలంలో దాదాపు ఆర్మూర్ లో ఒక ఆరు సంఘటన చోటు చేసుకున్నాయన్నారు. నిజామాబాద్ నగరంలో దాదాపు నాలుగు నుంచి ఐదు సంఘ టనలు వెలుగులోకి వచ్చాయన్నారు. బోధన్ లో రెండు రోజుల క్రితం జరిగిందాని ఇలా అనేక ప్రాంతాలలో జిల్లా వ్యాప్తంగా జరుగుతూ ఉన్నాయన్నారు. మైనర్ బాలికల పై హత్యాచారానికి పాల్పడుతున్న మృగాలకు పసి పిల్లల జీవితాలతో ఆటలాడుతునవారిపై ఫోక్సో చట్టం అమలు పరిచి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆడపిల్లలకు బడిలో, గుడిలో, సమాజంలో బయటకు వెళ్లిన ఆడపిల్ల ఇంటికి వచ్చేంతవరకు కన్న తల్లిదండ్రులకు నిరంతరం భయపడుతూ బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, వీటిపై పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న కాలంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## దేశాయి పేట్ గ్రామ స్వచ్ఛదనం పచ్చదనం మహోత్సవంలో పాల్గొన్న ఆర్డీవో రమేష్ రాథోడ్..



టైమ్స్ ఆఫ్ వార్త –బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామంలో గురువారం నిర్వహించిన స్వచ్ఛ దనం పచ్చదనం మహోత్సవంలో బాన్సువాడ ఆర్డిఓ ,మండల స్పెషల్ ఆఫీసర్, రమేష్ రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటారు. గ్రామంలోని పశువుల ఆసుపత్రిని ఇతర ప్రభుత్వ కార్యాలయ లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు ,తదితరులు, పాల్గొన్నారు.

## 65 లక్షల మంది రైతులకు గాను..

## 10 నుంచి 15 లక్షల మందికే రుణమాఫీ

### రాష్ట్రవ్యాప్తంగా 25 శాతం మందికే రుణమాఫీ జరిగింది,

### మిగతా వారందరికీ త్వరలో మాఫీ చేయాలి

### విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది రైతులు ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అందజేస్తున్న రైతు రుణమాఫీ కేవలం 10 లక్షల నుంచి 15 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ లభించిందని భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి అన్నారు. బిజెపి జిల్లా పదాధికారుల సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా దినేష్ పటేల్ కులచారి మాట్లాడుతూ రాష్ట్రంలో 65 లక్షల మంది రైతులు ఉంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 10 నుంచి 15 లక్షలు మంది రైతులకు తూతూ మంత్రంగా రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మన నిజామాబాద్ జిల్లాలో దాదాపు 2,75,000 మంది రైతులు ఉండగా మొదటి విడతలో లక్షలోపు రుణమాఫీ కేవలం 46,456 మందికి మాత్రమే అనిందన్నారు. రెండో విడతలో లక్షన్నరలోపు రుణమాఫీ 70,084 ఇంకా దాదాపుగా నిజామాబాద్ జిల్లాలో 1,58,460 మందికి రుణమాఫీ చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. అదేవిధంగా రెంజల్ మండలంలో కెనరా బ్యాంకులో రైతులు రుణం తీసుకుంటే రికార్డులో 2023 సంవత్సరం ఉంది కానీ సాంక్షన్ డేట్ 2017 ఉండడం వలన చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని, సిరికొండ మండలంలోని చాలామంది రైతులు సొసైటీలో రుణం తీసుకున్నప్పుడు వారు తీసుకున్న రుణాలు అప్డేట్ చేయకపోవడంతో రుణమాఫీ కాలేదని, వారికి కూడా రుణమాఫీ చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. అదేవిధంగా జక్రాన్ పల్లి మండలం మనోహరాబాద్ గ్రామంలో 404 మంది రైతులు ఉంటే కేవలం 75 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ఈ రాష్ట్రంలో కేవలం 25 శాతం మంది రైతులకు రుణమాఫీ చేశారని, ఇంకా మిగతా రైతులకు కూడా రుణమాఫీ చేయాలని, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 15 వరకు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా గ్రామాల వారీగా ఇంకా రుణమాఫీ కానీ రైతుల వివరాలను సేకరించి కాంగ్రెస్ పార్టీ వరంగల్ లో రైతు డిక్లరేషన్ చేసిన చోటే రుణమాఫీ కానీ రైతులతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.. ఈ సమావేశంలో బద్దం లింగ రెడ్డి, పొతన్కర్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, జి. వి. నర్సింహా రెడ్డి. రెడ్డి, నక్క రాజేశ్వర్, నాగుల పల్లి రాజేశ్వర్, యామద్రి భాస్కర్, తిరుపతి రెడ్డి, సుధాకర్ చారీ, బద్దం కిషన్. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకోవాలని

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

గత కొన్ని సంవత్సరాలుగా " హర్ ఘర్ తిరంగ అభియాన్ " అనే కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా దేశ ప్రజలు జరుపుకున్నారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పేదలు, సంపన్నులు, చిన్న ఇల్లు పెద్ద భవనము అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై ఆత్మగౌరవంతో త్రివర్ణ పథకాన్ని ఎగరవేయడం జరుగుతుందన్నారు. "హర్ ఘర్ తిరంగా అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 10, 11 తేదీలలో గ్రామాలలో, మండల కేంద్రాలలో స్వతంత్ర సమరయోధుల విగ్రహాలకు, స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి వారి విగ్రహాలకు వద్ద పుష్పగుచ్చాలు ఉంచి పుష్పాంజలి ఘటించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఆగస్టు 11, 13 తేదీలలో ప్రతి మండలం, మున్సిపాలిటీలో, అసెంబ్లీ స్థాయిలలో యువ మోర్చ అధ్వర్యంలో తిరంగ యాత్ర నిర్వహించాలని కోరారు. ఆగస్టు 13 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ కార్యకర్త తన ఇంటి పైన జాతీయ జెండాని ఎగురవేసి సెల్ఫీ తీసుకొని సోషల్ మీడియాలో గర్వంగా పోస్ట్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో బద్దం లింగ రెడ్డి, పొతన్కర్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, జి. వి. నర్సింహా రెడ్డి. రెడ్డి, నక్క రాజేశ్వర్, నాగుల పల్లి రాజేశ్వర్, యామద్రి భాస్కర్, తిరుపతి రెడ్డి, సుధాకర్ చారీ, బద్దం కిషన్. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నిరంకుశ పాలనతోనే ప్రజలు గద్దె దించారు

### కాంగ్రెస్ మేనిఫెస్టో లోని అన్ని అంశాలను అమలు చేయాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ నిరంకుశ పాలన తోనే ప్రజలు ఆయనను గద్దె దించారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కమిటీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్ లో ప్రజా పంథా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.., రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇళ్ల స్థలాలు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. కెసిఆర్ నిరంకుశ పాలన వలన ప్రజలు గద్దెదించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తన మ్యానిఫెస్టోలో ఎన్నో హామీలు ఇవ్వడం జరిగిందని, వాటన్నింటిని అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలను ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు, ఇతర అసంఘటిత, కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. అదేవిధంగా స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ ఆరోగ్య శ్రీ బకాయిలు వెంటనే చెల్లించి విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా, నిరుద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాల్సిందిగా, ఎటువంటి ఆంక్షలు లేకుండా చేయూత పెన్షన్ల కింద రూ.2016ల నుంచి రూ.4000లకు పెంచి ఇవ్వాలని, దరఖాస్తు చేసుకున్న బీడీ కార్మికులందరికీ 4000ల రూపాయలు పెన్షన్ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పల ప్రభాకర్ మాట్లాడుతూ.., రైతాంగ రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు ఇచ్చి పంటల బీమా పథకం అమలు చేయాలని, ధరణి సమస్యలు పరిష్కరించాలని వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందించి కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా)పార్టీ రాష్ట్ర నాయకులు మిద్దె నరేందర్, పిట్ల రామకృష్ణ, నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి. దేవారం, బోధన్ డివిజన్ కార్యదర్శి డి. రాజేశ్వర్, జిల్లా నాయకులు సారా సురేష్, గంగాధర్, కే. రాజేశ్వర్, సాయగౌడ్, సాయి రెడ్డి, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యరాణి, మురళీ, పి.వై.ఎల్. జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ దా నం- పచ్చదనం మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డులో గురువారం నిర్వహించిన "స్వచ్ఛదనం- పచ్చదనం" మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు . అనంతరం మొక్కలు నాటారు. పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం వలన కలిగే లాభాల గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్,మాజీ జిల్లా రైతుబంధు అధ్యక్షులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి , కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పట్టణ నాయకులు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
09-08-2024


# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**లేనిపక్షంలో ఈనెల 17 నుంచి సమ్మె**

**బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈనెల 17 నుంచి సమ్మె చేపడుతామని బి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ వాటర్ సప్లయ్, స్ట్రీట్ లైట్స్, గార్డెన్స్, ఫిల్టర్ బెడ్స్, శానిటేషన్ జవాన్లకు, వర్క్ ఇన్స్పెక్టర్ లకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ.19,500 ఇవ్వాలని గత సంవత్సరం నుంచి మున్సిపల్ కమిషనర్, మేయర్, జిల్లా కలెక్టర్, కార్మిక అధికారులకు పలు దఫాలుగా వినతిపత్రాలు, ధర్నాలు చేయడం జరిగిందని అయినా సరే మున్సిపల్ కార్పొరేషన్ నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహారిస్తున్నదని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్, బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ తెలిపారు. అదేవిధంగా ఔట్ సోర్సింగ్ డ్రైవర్స్ కు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేడే కానుకగా ప్రకటించిన వెయ్యి రూపాయలను డ్రైవర్స్ వేతనాల నుంచి కట్ చేస్తే డ్రైవర్స్ మెరుపు సమ్మెకు దిగడంతో వెయ్యి రూపాయలు తిరిగి చెల్లిస్తామని కమిషనర్ చెప్పి దాదాపు సంవత్సరం కావస్తున్న ఇంతవరకు ఆవిషయంలో కార్పొరేషన్ నుండి ఎలాంటి స్పందన లేదని వివరించారు. అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ వాహనాల రిపేర్ కోసం మెకానిక్ షెడ్ ఏర్పాటు చేయాలని గత రెండు సంవత్సరాలుగా విజ్ఞప్తి చేస్తున్నా కార్పొరేషన్ పట్టించుకోకపోవడంతో లక్షలాది రూపాయలు ప్రైవేట్ వాహనాల షోరూం యాజమాన్యానికి బంగారు బాతుగా మారిందని ఆరోపించారు. వర్ష కాలం రాబోతుందని కార్మికులకు రేన్ కోట్లు, క్యాప్స్, షూ, గ్లౌజ్ లు ఇతర పనిముట్లు ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మే నెలలోనే వినతిపత్రం ఇవ్వడం జరిగింద న్నారు. మొత్తం వర్ష కాలం అయిపోవచ్చిందని గత 20 రోజులుగా ఔట్ సోర్సింగ్ కార్మికులు వర్షంలో తడుస్తూ విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని మున్సిపల్ కార్పొరేషన్ పట్టించుకోకపోవడం చాలా అన్యాయమని వాపోయారు. మరోవైపు డ్రైవర్స్ పై వేదింపులు కొనసాగుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ వాహనాలు రిపేర్ కు డ్రైవర్స్ కారణమంటున్న ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారని దీంతో కొందరు డ్రైవర్లు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. పైన పేర్కొన్న అన్ని సమస్యల పరిష్కారానికి వెంటనే ఇంజనీరింగ్, శానిటేషన్ నుంచి ఇద్దరు అధికారులను నియమించి వెంటవెంటనే సమస్యలు పరిష్కరించడం ద్వారా కార్మికులకు మానసిక ఆందోళన తగ్గుతుందని, కార్పొరేషన్ కు పని సకాలంలో జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు సబ్బని లత, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, వాటర్ సప్లయ్, గార్డెన్స్, స్ట్రీట్ లైట్స్, డ్రైవర్స్, శానిటేషన్, జవాన్ల నాయకులు నవీన్, ఎల్లయ్య, రాహుల్, హరీష్, మురళి, శ్రీశైలం, నవీన్, ప్రశాంత్, నందబాయి, విజయ, విద్య, మోహన్ గౌడ్, కె. హరీష్,శంకర్, కె. సహాదేవ్, ఫెరోజ్ ఖాన్, రితేష్, నీరడి సాయిలు, కిరణ్, కె. వెంకట స్వామి, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**నిర్మల హృదయ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ సరిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మానవాళి మనుగడకు పచ్చదనం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని నిర్మల హృదయ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సరిత అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణములో 1000 మందికి పైగా విద్యార్థులతో రెండవ రోజు స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛందంగా మొక్కలు తెచ్చి పాఠశాలలో పరిసరప్రాంతమంతా వెయ్యికిపైనా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ సరిత, ప్రైమరి ఇంచార్జి సిస్టర్ సురేఖ మాట్లాడుతూ.. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, చెట్లు వుంటే క్షేమం లేకుంటే క్షామం అనే నినాదంతో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. జనాభా పెరుగుదల, పట్టణీకరణ, వాహనాల వినియోగం, ఇంధనాల వాడకం అనే ప్రక్రియల వలన వాతావరణంలో మార్పులు, గ్లోబల్ వార్మింగ్ (భూతాపాలు) వంటి విధ్యంపిక ప్రతిహితి ప్రక్రియలు చోటు చేసుకొని మానవాళి జీవన మనుగడకు అంతరాయాలు కల్గిస్తున్నాయన్నారు. అంతేకాకుండా ప్రజలు వింత వ్యాధులతో భాదపడుతున్నారని వివరించారు. వీటి నుంచి విముక్తి కోసం ప్రజలందరూ చేయవలసిన పవిత్ర కార్యం ఒకే ఒక్కటి అని, అదే మొక్కలు నాటి కాలుష్యం నివారించడం అన్నారు. అందుకే మన రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు తమ పాఠశాల విద్యాని విద్యార్థినీలతో 1000 కిపైగా మొక్కలు నాటించి విద్యార్థుల్లో మొక్కలు నాటే ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను, విద్యార్థులను, పి ఈ టి లను అభినందించారు.

## ట్రిబుల్ ఐటి సీటు ఆదించిన ఆర్టీసీ డ్రైవర్ కూతురు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ఆర్టీసి డ్రైవర్ కూతురు,బాసర ట్రిబుల్ ఐటి లో సీటు సాధించింది. రైతు ఫారం గ్రామానికి చెందిన ఎస్ ప్రభాకర్, వృత్తిరిత్యా ఆర్టీసీ డ్రైవర్. ఆయన భార్య బానుప్రియ హౌస్ వైఫ్. వీరికి ఒక కూతురు,కుమారుడు యున్నారు. వీరి కూతురు శకులగాయత్రి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందిపేట్ 2023 -2024 సంవత్సరములో 10 తరగతి చదివి 9.5 జిపిఎస్ సాధించింది. అయితే ఆ విద్యార్థిని బాసరా ట్రిబుల్ ఐటికి అప్లై చేసిన మొదటి లీస్టులో సీటు సాధించలేక పోయింది. నిన్నా వేలుబడిన సెకండ్ లిస్టులో సీటు సాధించినందుకు, తలి తండ్రులు సంతోషం వ్యక్తపరిచారు. విద్యార్థిని సంతోషం వ్యక్తి పరుస్తూ కస్టపడిచదివి ఉన్నతస్థాయికి చేరి, కన్న తల్లితండ్రులకు ఉన్న ఊరికి మంచి పేరుతెస్తానని తెలియజేసింది.ఈ సందర్భముగా గ్రామప్రజలు గాయత్రిని అభినందించారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ల క్యాంప్ను వినియోగించుకోండి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందూరు క్యాన్సర్ హాస్పిటల్ జిల్లా కేంద్ర ఆసుపత్రి తరఫున ఆగస్టు 16న 60 ఏళ్లు దాటిన వారికీ కాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు సీనియర్ సిటిజెన్లు, రిటైర్డ్ ఉద్యోగులు వినియోగించుకోవాలని నిజామాబాద్ జిల్లా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ యూనియన్ బాధ్యులు తెలిపారు. నిజామాబాద్ అధ్యక్షుడు శిల్ప హనుమాన్లు, కార్యదర్శి ప్రసాద్ రావు, జిల్లా గౌరవాధ్యక్షులు శాస్త్రుల దత్తాత్రేయ రావు , ఈవీఎల్ నారాయణ, లావు వీరయ్య, పూర్ణచంద్రరావు, లింగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పురుషులకు, స్త్రీలకు అల్ట్రా సౌండ్, ఈ సి జి, రొమ్ము క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్లకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సీనియర్ పౌరులకు వారు విజ్ఞప్తి చేశారు. క్యాంపు ఇందూరు క్యాన్సర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్, డాక్టర్ సూరి తదితర వైద్య బృందం నేతృత్వంలో ఈ క్యాంపును నిర్వహిస్తారని వారు తెలిపారు.

## ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఇందూర్ ఫుట్ బాల్ అకాడమీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ గ్రౌండ్ లో నిర్వహించిన ఫుట్ బాల్ టోర్నమెంట్ ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజామాబాదు జిల్లా అంటేనే జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు పుట్టినిల్లని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో క్రీడాకారులకు సరైన సౌకర్యాలతో కూడిన మినీ స్టేడియం కావాలని ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి సిఫార్సు చేయడం జరిగిందని, క్రీడలను ప్రోత్సాహించడం వల్ల విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటారన్నారు. రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ, ఓలంపిక్స్ స్థాయిలో రాణించి జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రం సుదీర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మినారాయణ, ఫుట్బాల్ అసోసియేషన్ సంజయ్, ఫుట్బాల్ టోర్నీ రెఫరీ కనికెర గిరి, చందు, బీజేపీ నాయకులు ఆనంద్, పవన్ ముందడ, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన మాజీ స్పీకర్, ఎమ్మెల్యే, పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ ప్రాజెక్టును గురువారం పరిశీలించిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి బాన్సువాడ నుండి హైదరాబాద్ వెళ్ళుతూ మార్గమధ్యంలో నిజాంసాగర్ మండలం లోని నిజాంసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన పోచారం ప్రాజెక్టులో ప్రస్తుతం నిల్వ ఉన్న నీరు, ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వంటి వివరాలను సాగునీటి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాల్మన్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ప్రాజెక్టులో 3.9 టీఎంసీ ల నీరు నిల్వ ఉన్నదని, ఇన్ ఫ్లో 400 క్యూసెక్కులు వస్తున్నదని సాగునీటి శాఖ అధికారులు పోచారం కి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజం సాగర్ ప్రాజెక్టు సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ..

**చట్టబద్ధంగా ఉండాల్సిన పోలీసులే చట్ట వ్యతిరేక చర్యలకు దిగడం సహించరాని విషయం**

**జనగామ పోలీసులకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జనగామ జిల్లా కేంద్రంలో న్యాయవాదులపై పోలీసుల భౌతిక దాడిని నిరసిస్తూ రెండు రోజుల పాటు కోర్టులలో విధుల బహిష్కరణ, కోర్టు చౌరస్తాలో నిరసన కార్యక్రమాలకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. కక్షిదారుల ప్రయోజనాలే పరమావధిగా న్యాయవాదులు తమ వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తారని ఆయన అన్నారు. వ్యక్తిగత పనికోసం కాకుండా చట్టబద్ధమైన పనికోసమే వెళ్లినవారిపైన అధికారిక విధులలో ఉన్న పోలీసులు చట్ట వ్యతిరేకంగా దాడులు చేయడం నేరమని జగన్ పేర్కొన్నారు. న్యాయవాద రక్షణ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాసన వ్యవస్థల ద్వారా తయారీ చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బార్ అసోసియేషన్లని ఉమ్మడి ఉద్యమాన్ని నిర్వహిస్తున్నాయని బాధ్యులైన పోలీసు అధికారులను సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా ఉండాల్సిన పోలీసులే చట్టవ్యతిరేకమైన చర్యలకు దిగడం సహించరానిదని రెడ్డి ఆక్షేపించారు. సమావేశానంతరం జిల్లాకోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులు జనగామ పోలీసులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, దొంపల్ సురేష్, అందెల దీపక్ కుమార్, దాసు, అల్గోట్ రవీందర్, భాను చందర్, విశ్వక్ సేన్ రాజ్, సామెల్, నూరోద్దీన్, విఘ్నేష్ నూర్జహాన్, జోరీగ సుదర్శన్, మానిక్ రాజు, శ్రీనివాస్, రవి ప్రసాద్, పుణ్యరాజ్, సాయిలు, నరేష్, బలలాజీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డిచ్పల్లి మండలంలోని జిల్లా మిట్టపల్లి పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన సన్మానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుశీల్ కుమార్ నేతృత్వంలో ఉపాధ్యాయులు నిరంజన్, మిట్టిపల్లి శ్రీధరాచార్యులు, మర్కంటి గంగామోహన్లను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ డిచ్పల్లి మండలం ఎంపీపీ కంచిట్టి గంగాధర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్న ఉపాధ్యాయులు అదృష్టవంతులని అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు సుశీల్ కుమార్ బదిలీపై వెళ్లి ఉపాధ్యాయులు, విద్యార్థులకు చక్కగా బోధించారని ప్రశంసించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు పెంచడమే కాకుండా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దిన గంగా మోహన్ కృషిని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేలు గణేష్, మాజీ ఎంపీటీసీ బాల గంగాధర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గాంధారి రాజు, ఓడ్డం నరసయ్య, మాసిపెద్ది రవి, గోపు రాజేశ్వర్, తేలు గంగాధర్, గుండా ప్రదీప్ పూర్వ విద్యార్థులు తేలు వినయ్, బుక్య అంజలి, బదవత్ సంతోష్, తేజావత్ గంగాధర్, గుండా వినయ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు..



టైమ్స్ ఆఫ్ వార్త-మెండోరా

దూదిగా ఆర్మూర్ ప్రాజెక్టు పరిధిలోని దూదిగాం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా తల్లిపాల యొక్క ప్రాముఖ్యత తల్లులకు వివరిస్తూ ప్రతిబిడ్డ కు పుట్టగానే వీలైనంత త్వరగా తల్లిపాలు పట్టాలని ముర్రిపాలు అనేవి బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తుంది మర్రిపాలు తాగడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని బిడ్డకు మేధాశక్తి పిల్లలు చురుకుగా ఉంటారని తల్లులకు వివరించడం జరిగింది. తల్లులకుజి పాలు పట్టే పద్ధతులను వివరించారు దీనిలో భాగంగా గర్భవతులకూ అన్నప్రాసన శ్రీమంతాలు కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారిణీ రసూల్ బి.డి పి హెచ్ ఎన్ స్వామి సులోచన ఎంపీడీవో వనజ మాజీ సర్పంచ్ .పసుల శ్రీనివాస్. ఎంపీటీసీ దేవేందర్ లక్ష్మి. ఆర్మూర్ ప్రాజెక్టు సిడిపిఓ అధికారిని జ్యోతి, మెండోరా సెక్టార్ సూపర్వైజర్ మాధవి దూది గాం గ్రామస్పెషల్ అధికారి పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ చంద్రశేఖర్ ప్రాజెక్ట్ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఎస్తేర్ ఆశ వర్కర్స్ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు ఆయాలు. పోషను అభియాన్- కోఆర్డినేటర్ విలాస్ తదితరులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (09-08-24)MA_times of varha main (13-2).qxd 8/9/2024 4:59 AM Page 6



## ఘనంగా జిల్లా కోర్టులో ఆటల పోటీలు..!



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబా కోద్ జిల్లా కోర్టులో స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఆటల పోటీల్లో కల్లగంతల ఆట,క్యారం బోర్డు, స్పూన్ వాక్,పురుషుల విభాగంలోస్ప్రాట్,నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్, సీనియర్ సివిల్ జడ్జ్ సురేష్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుకమారి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ న్యాయ వాది కొంపల్లి వెంకటేశ్వర్లు, అదనపు ప్రభుత్వ న్యాయ వాది బోనగిరి ఆనంద్ కుమార్, న్యాయ వాద బృందం, కోర్టు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన తల్లిపాల వారోత్సవాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారాత కేంద్రం మిషన్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండలం నెహ్రూనగర్ గ్రామంలోని హేమమాలిని అంగన్ వాడి కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసాన కార్యక్రమం చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన ఈకార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కో-ఆర్డినేటర్ పి.స్వప్న, ఐసిడిఎస్ ఎడపల్లి మండల సూపర్ వైజర్ విజయరాణిలు మాట్లాడుతూ... తల్లిపాల ప్రాముఖ్య తను తల్లులకు వివరించారు. అంతకు ముందు గర్భిణీ తల్లులకు గాజులు,పూలు, పసుపు, కుంకుమ, పండ్లు, జాకెట్ పెట్టి వారికి సాంప్రదాయ బద్ధంగా నెత్తిన అక్షింతలు వేసి శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కో-ఆర్డినేటర్ పి.స్వప్న మాట్లాడుతూ.... ఈ నెల 1నుండి 7వ తేదీ వరకు నిజా మాబాద్ జిల్లాలో అన్ని మండలాల్లోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించడం జరిగింది అని అన్నారు. తల్లిపాలు పుట్టిన గంటలోనే బిడ్డకు తల్లిపాలు పట్టాలని స్వప్న సూచించారు. తల్లిపాలు ఒక టీకా లాగా మరియు అమృతంలా పని చేస్తుందన్నారు. బిడ్డకు తల్లిపాలు పట్టడం వలన అనేక రకాలైన విటమిన్స్,పోషకాహాలు అందు లోనే ఉంటాయాని, పుట్టిన గంటలో ముర్రిపాలు పట్టడం వలన బిడ్డ భవిష్యత్తుకు చాలా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ విషయమై





అంగన్వాడి తల్లులందరికి తెలియజేయడం జరిగిందని పేర్కొ న్నారు. జిల్లాలో అన్ని మండలాల్లోని,గ్రామాలలో నిర్వహించ డం జరిగిందని అందులో భాగంగా ఎడపల్లి మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవ ముగింపు కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె చెప్పారు.అదేవిధం గర్భిణీ తల్లులకు శ్రీమంతాలు,ఆరు నెలల పోషణ చిన్నా రులకు అన్న ప్రాసాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని అన్నారు.ఈ సందర్భంగా తల్లులు బిడ్డలకు ఇచ్చే తల్లిపాల ప్రాముఖ్య తను ప్రతి ఒక్కరు తెలుసుకొని,బిడ్డల ఆరోగ్య వంతం కోసం ప్రతి ఒక్కరు చాలా కృషి చేశారని ఆమె తెలిపారు. ఐసిడిఎస్ మండల సూపర్ వైజర్ విజయరాణి మాట్లాడుతూ....జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈసంవత్సరం కూడా మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారో త్సవాలు నిర్వహించడం జరిగిందని విజయరాణి తెలిపారు. ఆగస్టు 1నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవ కార్యక్ర మాలు చేపట్టినట్లు ఆమె చెప్పారు.తల్లిపాల ప్రాముఖ్యతను మరియు బిడ్డ ఎదుగుదల వారి ఆరోగ్యం గురించి తల్లులకు అవగాహన కల్పించడమైందని అన్నారు.చివరి రోజు గురువారం నాడు నెహ్రూనగర్ హేమమాలిని అంగన్వాడి సెంటర్లో తల్లిపాల ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఇందులో గర్భిణీ మహిళల కు శ్రీమంతాలు,ఆరు నెలల చిన్నారులకు అన్న ప్రాసాన చేసినట్లు ఆమె చెప్పారు. గర్భిణీలు, బాలింతలు మంచి పోషకాలు గల ఆహారాన్ని తీసుకుంటూ బిడ్డ ఆరోగ్య రక్షణకు పాటుపడాలని ఆమె తల్లులకు సూచించారు.మండలంలో వారం రోజుల పాటు వివిధ అంగన్ వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి విజయవతం చేసినందున ప్రతి ఒక్కరికి ధన్యవా దాలు తెలుపుతున్నట్లు ఆమె తెలిపారు.అనంతరం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్ ఆవరణలో అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు హేమమాలిని,శశికళ, సైమ ఫిర్దోస్,సఫియా,ఆశా వర్కర్లు పంచశీల, కృష్ణవేణి, జ్యోతి,వివోఏలు సమీనా,లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునికి ఆర్థిక సాయం అందించిన పూర్వ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి జెడ్,పి, హెచ్,ఎస్ , బాయ్స్ స్కూల్ 2007 -2008 బ్యాచ్ మిత్రుడు ఇస్కంటి చిన్నబాబు కు ఆర్థిక పరిస్థితి బాగా లేనందున ఇటీవల తన భార్య, నాన్న ఇస్కంటి చంద్రయ్య చనిపోవడం జరిగింది. మరి వాళ్ళ పాప ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున ఈ విషయం తెలుసుకున్న టెన్త్ క్లాస్ బ్యాచ్ వెంటనే స్పందించి 18 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.

## బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐలుగా బాధ్యతలు చేపట్టిన సంధ్య, రాంనారాయణ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐలుగా సంధ్య, రాంనారాయణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ఇప్పటిదాకా ఇక్కడ పనిచేసిన ఎస్ఐ కాంత్తయ్య, సరళ బదిలీపై వెళ్లగా బాచుపల్లి నుండి సంధ్య, పెట్ బషీరాబాద్ నుండి రాంనారాయణ్ బదిలీపై వచ్చినట్లు తెలిపారు. బాలానగర్ డివిజన్ పరదిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి ఎస్ఐలను కలవచ్చని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు....

## వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పూడికతీత పనులు చేపట్టాలి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

స్వచ్ఛధనం పచ్చదనం ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా వనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్య నగర్ కాలనీలో ఉన్న నాలాలో పూడికతీతను సిబ్బందితో తీయించడం జరిగిందని జిహెచ్ఎంసి కార్పొరేటర్ కార్పొరేటర్ ఆకుల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నాలాలో ఉన్నటువంటి పూడికను తీయించడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం వనస్థలిపురం డిప్యూటీ కమిషనర్ జాకీయా సుల్తాన్,ఈ ఈ కార్తీక్,ఏఈ ప్రజ్ఞ,జిహెచ్ఎంసి సిబ్బంది, కాలనీవాసులు, కవిత, భాను, సుజాత, లడ్డు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలతో ప్రతిభను ప్రదర్శించేందుకు వేదిక అవుతుంది

### రవి హై స్కూల్ కరస్పాండెంట్ కాటిపల్లి సరళ మహేందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

విద్యార్థి దశ నుంచే ఈ విధంగా ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించడంతో వారిలో ఉన్న ప్రతిభా నైపుణ్యతలు ప్రదర్శించేందుకు ఒక వేదిక అవుతుందని రవి హై స్కూల్ కరస్పాండెంట్ కాటిపల్లి సరళ మహేందర్రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర యువజన క్రీడాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత్ క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఖేలో ఇండియా రైసింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ (కిరీటి) కార్యక్రమం సుభాష్ నగర్ లోని రవి హైస్కూల్లో నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కాటేపల్లి సరళ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖేలో ఇండియా ప్రోగ్రాం మా పాఠశాలలకు అవకాశం రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. రానున్న రోజుల్లో ఒలంపిక్స్ పై దృష్టితో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు వారి ప్రతిభ కనబరచటానికి మంచి అవకాశం కల్పించారని అన్నారు. ఇందులో భాగంగా ఈ ఎంపికలు నిర్వహించడానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి వచ్చిన బృందం స్పోర్ట్స్ అథారిటి కబడ్డీ కోచ్ శ్రీనివాస్ రావు, అథ్లెటిక్స్ కోచ్ సుబ్బారావు పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించడం పట్ల వారిని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా సుమారు 100 మందికి పైగా విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ జాయింట్ సెక్రెటరీ శ్యామ్ కుమార్, డివైఎస్ఓ కబడ్డీ కోచ్ ప్రశాంత్, ఆర్చరీ కోచ్ మురళి, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీల వర్గీకరణను వెతిరేకిస్తూ అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్స్ వాడ పట్టణ రూరల్ మండలం లోని గ్రామాలవారు బాన్స్ వాడ అంబేద్కర్ చౌరస్తా లో ఎస్సీ వర్గీకరణ వెతిరేక పోరాట సమితి, మాలమహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ ల వర్గీకరణ చేయాలంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే రద్దు చేయాలంటూ,వెతిరేకిస్తూ అన్నదమ్ములు గా ఉన్న ఎస్సీ ఉప కులాలను వీడదీసి ఎస్సీ లు ఐక్యంగా ఉండకూడని రాజకీయ కుట్రలో భాగంగా సుప్రీం కోర్టు ను పక్కదోవ పట్టించే విదంగా కేంద్ర ప్రభుత్వం చేసిందని మాల మాలల ఉపకులాలకు అన్యాయం చేసిందంటూ మాలమహానాడు నాయకులు ఆరోపిస్తూ ధర్నా చేసిన అనంతరం బాన్స్ వాడ ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లి ఆర్ డి ఓ కి ఎస్సీ వర్గీకరణ ను వెంటనే రద్దు చెయ్యాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ మున్సిపల్ కౌన్సిలర్ వెంకటేష్, ఎస్ సి ల వర్గీకరణ వెతిరేక పోరాట సమితి నాయకులు మేకల సాయిలు, మల్లూర్ సాయిలు, బుజ్జిగారి సాయిలు, నేర్రే నర్సింలు, దేశాయ్ పేట్ ప్రశాంత్, దొన కంటి వినోద్ కుమార్, సందుల గంగారాం, సుదర్శన్, మన్నె చిన్న సాయిలు, సుధీర్, హన్మాజీ పేట్ సాయిలు, నాగారం గంగారాం, బేగరి డాక్టర్ సాయిలు, మన్నె నాగభూషణం, ఇబ్రహీం పేట్ గంగాధర్, మద్దెల సాయిలు, భయ్యని క్రిష్ణ, సెంట్రింగ్ సాయిలు, జగన్ మోహన్, శ్రావణ్, బి. రాములు,గంగామణి, శోభ, గంగవ్వ, రజిత, తదితరులు, పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ప్రజలకు నాగుల పంచమి శుభాకాంక్షలు

### సమాచార హక్కు వికాస సమితి మెదక్ జిల్లా కాన్స్టిట్యూషన్ మెంబర్ బైండ్ల స్రవంతి లక్ష్మణ్



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా ప్రజలుప్రతి సంవత్సరం జరుపుకునే నాగుల పంచమి పండగను ఘనంగా జరుపుకోవాలని పిల్లాపాపలతో కుటుంబ సభ్యులతో అందరు సంతోషంగా జరుపుకొని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మెదక్ జిల్లా సమాచార హక్కు వికాస సమితి కాన్స్టిట్యూషన్ నెంబర్ బైండ్ల లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. ప్రకృతిని ఆరాధించడమనే సంప్రదాయాన్ని భారతీయులు పురాణ కాలం నుంచి ఆనుసరిస్తున్నారు. శ్రావణ మాసంలో శుక్ల పక్ష పంచమిని నాగ పంచమి లేదా నాగులు పంచమిగా హిందువులు జరుపుకుంటారు. స్కంద పురాణంలో నాగ పంచమి విశిష్టతను సాక్షాత్తు ఆ పరమ శివుడే వివరించాడు. ఆదిశేషుని సేవకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఓ వరం కోరుకోమంటే అందుకు శేషుడు తాము ఉద్భవించిన పంచమి రోజు నాడు సృష్టిలోని మానవాళి అంతా సర్ప పూజలు చేయాలని ప్రార్థించాడు. ఆదిశేషుని కోరికని మన్నించిన శ్రీహరి శ్రావణ శుద్ధ పంచమి రోజున సర్ప పూజలు చేస్తారని అనుగ్రహించారు. సంతాన భాగ్యం కోసం..ఈ పంచమి రోజు నాగులను పూజించి, గోధుమలతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు. పగలంతా ఉపవాసం ఉండి, రాత్రికి ఆహారం తీసుకుంటారు. నాగ పంచమి రోజున నాగులను పూజించినవారికి విష బాధలు ఉండవు. పవిత్రమైన ఈ రోజున సర్పస్తోత్రాన్ని పారాయణం చేసిన వారికి ఇంద్రియాల వల్ల ఏర్పడే రోగాలు బాధించవు. సంతానం లేని దంపతులు నాగపూజ చేస్తే వంశాభివృద్ధి, కార్యసిద్ధి కలుగుతుంది. కాలసర్ప, నాగదోషాలు తొలగిపోతాయి.

### రాహు కేతు దోషాల నివారణకు..

నాగ పంచమిని బ్రహ్మదేవుడు, ఆదిశేషుని అనుగ్రహించిన రోజుగా పరిగణిస్తారు. నాగుల చవితి మాదిరిగానే నాగ పంచమి నాడు నాగ దేవతను పూజించి, పుట్టలో పాలు పోస్తారు. సర్పపూజతో సంతాన ప్రాప్తి, రాహు-కేతు దోషాలు తొలగిపోతాయి. నాగపంచమి రోజున శ్రీకాళ హస్తీశ్వరునికి అభిషేకం చేసిన వారికి సకలసంపదలు కలిగి, రాహు, కేతు, సర్ప, కాలసర్ప దోషాలు తొలగిపోతాయి. నాగ పంచమి రోజు అనంత పద్మనాభ స్వామికి అభిషేకం, అలంకా రాలు చేయించిన వారికి ఈతి బాధలు తొలగి, ఆర్థిక ఇబ్బందులు సమసిపోతాయి.

## బిక్కనూర్ మండల ప్రజలకు నాగుల పంచమి శుభాకాంక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూర్ మండల ప్రజలకు ప్రజలు ప్రతి సంవత్సరం జరుపుకునే నాగుల పంచమి పండగను ఘనంగా జరుపుకోవాలని పిల్లాపాపలతో కుటుంబ సభ్యులతో అందరు సంతోషంగా జరుపుకొని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మాట్లాడుతూ పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. ప్రకృతిని ఆరాధించడమనే సంప్రదాయాన్ని భారతీయులు పురాణ కాలం నుంచి ఆనుసరిస్తున్నారు. శ్రావణ మాసంలో శుక్ల పక్ష పంచమిని నాగ పంచమి లేదా నాగులు పంచమిగా హిందువులు జరుపుకుంటారు. స్కంద పురాణంలో నాగ పంచమి విశిష్టతను సాక్షాత్తు ఆ పరమ శివుడే వివరించాడు. ఆదిశేషుని సేవకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఓ వరం కోరుకోమంటే అందుకు శేషుడు తాము ఉద్భవించిన పంచమి రోజు నాడు సృష్టిలోని మానవాళి అంతా సర్ప పూజలు చేయాలని ప్రార్థించాడు. ఆదిశేషుని కోరికని మన్నించిన శ్రీహరి శ్రావణ శుద్ధ పంచమి రోజున సర్ప పూజలు చేస్తారని అనుగ్రహించారు.

### సంతాన భాగ్యం కోసం..

ఈ పంచమి రోజు నాగులను పూజించి, గోధుమలతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు. పగలంతా ఉపవాసం ఉండి, రాత్రికి ఆహారం తీసుకుంటారు. నాగ పంచమి రోజున నాగులను పూజించినవారికి విష బాధలు ఉండవు. పవిత్రమైన ఈ రోజున సర్పస్తోత్రాన్ని పారాయణం చేసిన వారికి ఇంద్రియాల వల్ల ఏర్పడే రోగాలు బాధించవు. సంతానం లేని దంపతులు నాగపూజ చేస్తే వంశాభివృద్ధి, కార్యసిద్ధి కలుగుతుంది. కాలసర్ప, నాగదోషాలు తొలగిపోతాయి.

### రాహు కేతు దోషాల నివారణకు..

నాగ పంచమిని బ్రహ్మదేవుడు, ఆదిశేషుని అనుగ్రహించిన రోజుగా పరిగణిస్తారు. నాగుల చవితి మాదిరిగానే నాగ పంచమి నాడు నాగ దేవతను పూజించి, పుట్టలో పాలు పోస్తారు. సర్పపూజతో సంతాన ప్రాప్తి, రాహు-కేతు దోషాలు తొలగిపోతాయి. నాగపంచమి రోజున శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకం చేసిన వారికి సకలసంపదలు కలిగి, రాహు, కేతు, సర్ప, కాలసర్ప దోషాలు తొలగిపోతాయి. నాగ పంచమి రోజు అనంత పద్మనాభ స్వామికి అభిషేకం, అలంకారాలు చేయించిన వారికి ఈతి బాధలు తొలగి, ఆర్థిక ఇబ్బందులు సమసిపోతాయి.

## వీధి కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు..

### బోధన్ పట్టణంలో కుక్కల బీభత్సం...

### మున్సిపాలిటీ అధికారులకు, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు : సుధారాణి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్ పట్టణంలోని గురువారం 24వ వార్డుకు చెందిన మూడు సంవత్సరాల బాలుడు వరుణ్ తేజ్ ఇంటి బయట ఆడుతున్న సమయంలో వీధి కుక్కలు ముఖంపై కాటు వేయడంతో తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ మేరకు తీవ్రంగా గాయపడ్డ వరుణ్ తేజ్ ని బోధన్ పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సుధారాణి మాట్లాడుతూ... గత మూడు నెలల నుండి ఎనిమిది మంది కుక్క కాటుకు గురయ్యారని ఆమె అన్నారు. పట్టణాల్లోని పలు వీధులతో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని వాటిని తొలగించాలని, మున్సిపాలిటీ అధికారులకు,ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని సుధారాణి వాపోతున్నారు. పట్టపగలు జనసంచారం ఉన్న ప్రాంతాల్లో మనుష్యుల మీద పడి కరుస్తున్నా యని వాపోతున్నారు. రాత్రి సమయాలలో వీటి ఆగడాలకు హద్దు,ఆదుపు లేకుండా పోతున్నాయన్నారు. అత్యవసర పనులపై బయటకు రావాలంటే భయాందోళనకు గురి కావల సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పట్టణంలో వీధి కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణాల్లో, విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలను పట్టుకుని దూర ప్రాంతాల్లో వదిలివేయడానికి ఇకనైనా మున్సిపాల్ అధికారులు చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కల్లుగీతా కార్మికుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం!

### ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావుకి గీత కార్మికుల బాగోగులు పట్టవా?

### కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి.రమణ ,బెల్లంకొండ వెంకటేశ్వర్లు







టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కల్లుగీతా కార్మికుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపెలేదని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి.రమణ ,బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి వెంకట నరసయ్య అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని లక్షలాది మంది గీత కార్మికులు బతుకుదెరువు కోసం వృత్తిలో ప్రమాదాలు జరుగుతాయని తెలిసి కూడా ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని తాళ్లు ఎక్కుతున్నారన్నారు. ఇటీవల సూర్యపేట జిల్లా కోదాడ మండలం ముకుందాపురం గ్రామం లో గీత కార్మికుడు దేశ గాని వెంకటేశం గౌడ్ ఆర్థిక ఇబ్బందులతో తాడిచెట్టు పైనే ఆత్మహత్య చేసుకున్నాడని ఆయనను కిందికి దింపాలని అక్కడ ఉన్న మరో గీత కార్మికుడు జూలు నాగార్జున గౌడ్ చెట్టు ఎక్కుతుండగా వెంకటేశం పైనుంచి తెగిపడి అమాంతం ఇతనిపై పడడంతో ఇద్దరూ కింద కుప్పకూలి పోయారని ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయిందని గుర్తు చేశారు. నాగార్జున గౌడ్ కి మెడ, చాతి పైన బలమైన గాయాలు తగిలాయని కోదాడ ప్రభుత్వ హాస్పటల్ వైద్యుల సలహా మేరకు హైదరాబాద్ లోని సుప్రజ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని అన్నారు. ఎవరి స్వార్థం వాళ్లు చూసుకుంటున్న ఈ రోజుల్లో తోటి గీత కార్మికున్ని రక్షించడం కోసం ధైర్య సాహసాలు చేసిన నాగార్జున గౌడ్ని కనీసం పరామర్శించడానికి కూడా సంబంధిత ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు కు తీరిక లేదా అని గీత కార్మికుల బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత వారికి లేదా అని అన్నారు. ప్రమాదాలు జరిగిన వారికి ఎక్స్గ్రేషియా నెలరోజుల లోపు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని ఈ 8 నెలల కాలంలో 520 మంది ప్రమాదానికి గురయ్యారని 76 మంది చనిపో యారని ఇంత వరకు ఎవ్వరిని పరామర్శించలేదని ఒక్కరికి కూడా ఎక్స్గ్రేషియా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియాలు వెంటనే ఇవ్వాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని, ప్రమాధానికి గురైన వారి కుటుంబాలను కనీస మర్యాదగా పరామర్శించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ల పట్టివేత..

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు టిప్పర్లను గురువారం తెల్లవారు జామున రెవెన్యూ సిబ్బంది తో కలిసి పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్సై నాగనాథ్ తెలిపారు. మంజీరా పరివాహక ప్రాంతం బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామం నుండి బోధన్ వైపుగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది కలిసి దాడిచేసి రెండు టిప్పర్లను, సాలూర మండల కేంద్రం నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను పట్టుకున్నట్లు ఎస్సై నాగ్ నాథ్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక, మొరం తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## తిరుమలగిరి పర్యటన నిర్వహించిన జిల్లా కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్. ఈ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని పలు వార్డులలో పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించారు. అలాగే మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బంది 24 గంటలు వైద్య ఆసుపత్రిలో ప్రజలకు రోగులకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని కలెక్టర్ కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని అన్నారు. సిబ్బంది కొరత ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు వ్యాపించకుండా దోమల మందుతో పాటు బ్లీచింగ్ పౌడర్ అలాగే పరిసరాల పరిశుభ్రత గ్రామాలలో మురుగునీటి కాల్వలుశుభ్రం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం చేయాలని కోరారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అలాగే తాహాసిల్దార్ కార్యాలయ భవనం వర్షాకాలం కురుస్తుండటంతో అట్టి భవనాన్ని కలెక్టర్ పరిశీలించి తక్షణమే మరమ్మత్తు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మండల డిప్యూటీ తాహాసిల్దార్ జాన్ మమ్మద్, మండల వైద్యాధికారి మల్లెల వందన, మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూర్య రాములు, కమిషనర్ రామదుర్గారెడ్డి తో పాటు పలువురు సిబ్బంది.

## కుప్పకూలిన సుంకిశాల గోడ

(మొదటి పేజీ తరువాయి)..

సమయంలో అక్కడ పనిచేసే ఒడిశా కార్మికులు తీసిన వీడియో ద్వారా విషయం బయటకు వచ్చింది. రక్షణ గోడ నిటారుగా ఉండడంతో ప్రమాదం ఉంటుందని, దానికి అనుసంధానంగా టై భీమ్‌లను నిర్మించాలని ఐదారు నెలల క్రితమే ఇంజనీరింగ్ అధికారులు సూచించారు. కానీ, నిర్మాణ సంస్థ పట్టించుకోలేదు. అదే సమయంలో గేటు ఏర్పాటుకు రిజర్వాయర్ వైపు మట్టి తొలగింపు పనులు చేశారు. దాంతో, గేటు ధ్వంసమై, రక్షణ గోడ కూలింది.

### మొదటి నుంచీ వివాదాస్పదమే

సుంకిశాల పంప్‌హౌజ్ నిర్మాణ పనులు పూర్తయితే జంట నగరాలకు ఏఎంఆర్‌పీ నుంచి నీటిని తరలించడం ఆపేసి ఇక్కడి నుంచి నిరంతరాయంగా సరఫరా చేస్తారు. నిజానికి, జంట నగరాలకు సుంకిశాల నుంచి నీటిని తీసుకెళ్లాలని ఉమ్మడి ఏపీ సీఎం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ప్రతిపాదించారు. అప్పట్లో ఆ పనులను సీపీఎం, టీడీపీ వ్యతిరేకించాయి. దీనిపై అప్పట్లో నార్ల తాతారావు ఆధ్వర్యంలో ఒక కమిటీని వేసింది. ఆ కమిటీ సుంకిశాలతో లాభం లేదని తేల్చి.. అక్కంపల్లి వద్ద ఏఎంఆర్‌పీని ప్రతిపాదించింది. దీంతో, ఎన్టీఆర్ హయంలో అక్కంపల్లి వద్ద పంప్‌హౌజ్‌కు శంకుస్థాపన చేసి అక్కడి నుంచి కోదండాపూర్ పంప్‌హౌసకు తరలించి శుద్ధి చేసిన నీటిని జంట నగరాలకు తరలించే ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏఎమ్మార్పీకి బదులు సుంకిశాల నుంచి జంట నగరాలకు తాగు నీటిని అందించాలని నిర్ణయించింది.

## వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

(మొదటి పేజీ తరువాయి)..

ప్రజాస్వామ్య దేశంలో న్యాయం అందరికీ ఒకేలా ఉండాలని, మతాలవారీ న్యాయం ఉండదని అన్నారు. ఈ బిల్లుతో ఎవరి హక్కులను హరించడం లేదని, ముస్లిం సమాజంలో అందరికీ హక్కులు కల్పించే ఉద్దేశంతో ఈ సవరణ బిల్లు తీసుకొస్తున్నామన్నారు. బిల్లుపై సంప్రదింపులు చేయకుండా, ఏకపక్షంగా తీసుకొచ్చారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. 2014 తరువాత వక్ఫ బోర్డు చట్టంపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించామని, ఎంతోమంది ప్రజలతో మాట్లాడామని, వారి అభిప్రాయాలు తెలుసుకున్న తరువాత మాత్రమే ఈ బిల్లు తీసుకొచ్చామని అన్నారు. అనేకమంది ముస్లిం పెద్దలు, ముస్లిం సంస్థలను కలిసి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుని దానికి అనుగుణంగా బిల్లు తీసుకొచ్చినట్లు కిరణ్ రిజిజు చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా ప్రజల అభిప్రాయాలు స్వీకరించామన్నారు. ఎవరిని సంప్రదించకుండా బిల్లు తీసుకొచ్చామనడం సరికాదన్నారు. వక్ఫ్‌బోర్డుల పేరుతో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని ఎందరో ముస్లింలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. మాఫియా నాయకత్వంలో వక్ఫ్‌బోర్డులు నడుస్తున్నాయని చెప్పారని, వాళ్లపేర్లు తాను సభలో చెప్పడం సమంజసం కాదన్నారు. ఎందరో సామాన్య ప్రజలతో మాట్లాడిన తరువాత వక్ఫ్‌బోర్డు చట్టంలో సవరణలు తేవాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఢిల్లీ, పాట్నా, లక్నో, జమ్ము–కశ్మీర్‌లో సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నామన్నారు. ఏపీ, అస్సాం, బీహార్, ఢిల్లీ, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ, కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్.. ఇలా అన్ని రాష్ట్రాల నుంచి ముస్లిం సంస్థల ప్రతినిధులు వచ్చి వక్ఫ్‌బోర్డులో అక్రమాలు, అవకతవకలపై ఫిర్యాదులు చేశారన్నారు. వక్ఫ్‌బోర్డును కాపాడటంతో పాటు ఇప్పటివరకు అవకాశాలు పొందని ముస్లిం సమాజం అవకాశాలు పొందేలా సవరణలు తీసుకొస్తున్నట్టు మంత్రి తెలిపారు. వక్ఫ్‌బోర్డు చట్టంలో సవరణలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయంలో ప్రతిపక్షాలు రాజకీయం చేయొద్దని కోరారు. ఈబిల్లును వ్యతిరేకించే వ్యక్తులను ముస్లిం సమాజం క్షమించదన్నారు. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చే వ్యక్తులను సామాన్య ముస్లింలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కొన్ని పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకించడం సరికాదన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తన గెలుపునకు సహకరించండి..!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




మహబూబాబాద్ జిల్లా కురవి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలానికి చెందిన చిర్ర సునీల్ పోటీలో ఉండి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కురవి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు తనకు మద్దతుగా ఉంటారని అశిస్తున్నాని తెలిపారు. గత పది సంవత్సరాలనుండి కాంగ్రెస్ జెండాను తన బుజస్కంధాలపై మోస్తూ పార్టీ కష్టకాలంలోనూ జెండాను వదలకుండా ఎన్నో కేసులకు, బెదురింపులకు దడవకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో రావడానికి డోర్నకల్ నియోజకవర్గం లోని కురవి మండలం నుంచి ఉమ్మడి వరంగల్ లోను భారీ మెజారిటీ తో గెలుపొందిన ప్రభుత్వం విప్ డోర్నకల్ శాసనసభ్యులు రాంచంద్ర నాయక్ గెలుపు కోసం కురవి మండలం నుంచి నిరంతరం కష్టపడి కురవి మండలం లోని ఎంతో మంది సీనియర్ నాయకుల మన్ననలు పొంది వారి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే తెలంగాణా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కురవి మండలం నుంచి మండల యూత్ అధ్యక్ష పదవికి పోటీ చేశానని అందరూ మీవంతుగా మండలం లోని యూత్ కాంగ్రెస్ సభ్యులు నా నా గెలుపుకు సహకరించాలని కోరుతున్నానని తెలిపారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట..

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:





వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారు ఎస్ఆర్ఎస్పి కెనాల్ పరిసర ప్రాంతంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం పొలం భాట కార్యక్రమాన్ని నిర్వహించామని విద్యుత్ శాఖ ఏస్ఈ సూపరింటెండెంట్ ఇంజనీర్ మధుసూదన్ రావు, విద్యుత్ శాఖ డీఈటీ ఆనందం, వరంగల్ డీఈ భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులు విద్యుత్ శాఖ ద్వారా కరెంటు ఆదా చేసుకోవడానికి కెపాసిటర్లు వాడితే వచ్చే ప్రయోజనాల గురించి, విద్యుత్ ఆదా గురించి వివరించారు. తమ వ్యవసాయ బోరుపావుల వద్ద ఎలాంటి సమ స్యలు ఉన్న స్థానిక లైన్మెన్ కు సమాచారం అందించి, విద్యుత్ సమస్యను పరిష్కరించుకోవాలి. అంతేకానీ స్వతాహాగా విద్యుత్ స్తంభాలను ఎవరైనా ఎక్కరాదని సూచించారు. కెపాసిటర్లు పెట్టుకున్నా రైతులకు విద్యుత్ ఆదా, ప్రమాదాలు జరగకుండా ఉంటుందని, బోరు బావుల వద్ద మోటార్లు చెడిపోకుండా ఉంటాయని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ తరుణ్, లైన్మెన్ లక్ష్మణ్, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి పౌరుడు మొక్కలు నాటి సంరక్షించడం..

## సామాజిక బాధ్యతగా తీసుకోవాలి..





### వర్ధన్నపేట ఎస్సైలు ప్రవీణ్ కుమార్, రాజు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని పుస్కోస్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్సైలు ప్రవీణ్ కుమార్, రాజు ముఖ్య అతిథిలుగా పాల్గొని, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... మానవ మనుగడ ప్రశాంతంగా కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని కాపాడాలని అన్నారు. మొక్కలు నాటీ, వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రకృతి పచ్చగా ఉంటే కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066